క్లుప్తంగా

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



పింఛన్ అందజేస్తున్న వలంటీర్ లావణ్య

పాతపట్నం: అచ్యుతాపురం గ్రామానికి చెందిన దివ్యాంగుడు డబ్బురు అప్పారావు అనారోగ్యంతో శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. పాతపట్నం సచివాలయం-2 వలంటీర్ వరిసి లావణ్య ఆదివారం రిమ్స్‌కు వెళ్లి పింఛన్ అందించారు.

వారం రోజుల్లో రీ వెరిఫికేషన్ పూర్తిచేయాలి



మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ నురూల్ కమల్

కొత్తూరు: మండలంలోని లబ్బ రెవెన్యూ గ్రూప్‌లో చేపట్టిన భూముల రీ సర్వేలో జరిగిన తప్పులను వారం రోజుల్లో సరిచేయాలని రెవెన్యూ అధికారులకు టెక్కలి సబ్ కలెక్టర్ నురూల్ కమల్ ఆదేశించారు. తప్పులు నమోదైనట్లు జిల్లా కలెక్టర్‌కు రైతులు ఇటీవల స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఆదివారం లబ్బ గ్రామ సచివాలయంలో రైతులతో గ్రామ సభ నిర్వహించారు. రీ సర్వేలో జరిగిన తప్పులపై సబ్ కలెక్టర్‌కు మరోసారి రైతులు ఫిర్యాదు చేశారు. జరిగిన తప్పులను సబ్ కలెక్టర్ గుర్తించారు. లబ్బ రెవెన్యూ గ్రూప్‌లో మొదటి సర్వే నంబర్ నుంచి చివరి సర్వే నంబర్ వరకు మరోసారి రీ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. ఎల్ఎన్‌పేట, హిరమండలం, కొత్తూరు మండలాలకు చెందిన రీ సర్వే డీటీల ఆధ్వర్యంలో నాలుగు బృందాలుగా ఏర్పడి రీ సర్వే చేయాలన్నారు. తహసీల్దార్ ఎం.వి.ప్రసాదరావు, డీటీ ఆనంతరావు, వీఆర్వో హరిహరరావు పాల్గొన్నారు.

విద్యా రంగం మెరుగుపడాలి



సదస్సులో పాల్గొన్న ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ నాయకులు

మెళియాపుట్టి: మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏపీటీఎఫ్ నాయకులు ఆదివారం విద్యా సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాలకపాటి రఘువర్మ మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యారంగ స్థితిగతులను వివరించారు. విద్యా రంగం మెరుగుపడాలన్నారు. అనంతరం ఇటీవల పదవీ విరమణ పొందిన పూర్వ ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు, హెచ్ఎం కొర్ల కృష్ణమూర్తికి అభినందించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఏపీటీఎఫ్ ప్రధానకార్యదర్శి భానుమూర్తి, జిల్లా అధ్యక్షుడు మదన్, కార్యదర్శి అనిల్ కుమార్, ఏపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు టి.కామేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజనులతోనే ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేయాలి



వినతిపత్రం అందజేస్తున్న గిరిజన నాయకులు

కొత్తూరు: గిరిజన గ్రామాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న కోరారు. మండలంలోని లబ్బ గ్రామంలో టెక్కలి సబ్ కలెక్టర్ నురూల్ కమల్‌కు ఆదివారం వినతిపత్రం అందజేశారు. గిరిజనేతరులతో ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేస్తే.. భాష తేడా వల్ల చిన్నారులు పాఠశాలలకు సక్రమంగా హాజరుకావడం లేదన్నారు. నాన్ షెడ్యూల్డ్ గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతంలో విలీనం చేయాలని కోరారు.

నేడు పలు అభివృద్ధి పనులు ప్రారంభం

సారవకోట: మండలంలోని పలు అభివృద్ధి పనులను నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సోమవారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంగూరులో రహదారి, చిన్నగుజ్జువాడలో రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్, వాండ్రాయిలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్లు ప్రారంభిస్తారన్నారు. అనంతరం గోవర్ధనపురం నుంచి వాబ వరకు నిర్మించనున్న రహదారి పనులను, బొంతు జంక్షన్లో హార్ట్ బజార్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. పార్టీ నాయకులు హాజరుకావాలని కోరారు.



జలుమూరు: కొమనాపల్లిలో రికార్డులు పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్



పాతపట్నం: గ్రామ సచివాలయం-1 వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: లబ్బ పోలియో కేంద్రం వద్ద వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న టెక్కలి సబ్ కలెక్టర్ నురూల్ కమల్



మెళియాపుట్టి: ఇల్లాయిపురంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

నిండు జీవితానికి రెండు చుక్కలు

చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు చాలా అవసరమని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆస్పత్రులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. 0 నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమాన్ని వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.

\- సాక్షి నెట్‌వర్క్



సారవకోట: కుమ్మరిగుంటలో పోలియో చుక్కలు వేస్తున్న బొంతు పీహెచ్‌సీ వైద్యురాలు సుస్మిత



నరసన్నపేట: బొరిగివలసలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ పొన్నాన ప్రసాద్



సరుబుజ్జిలి: పురుషోత్తపురంలో పోలియో చుక్కలు వేస్తున్న ఉపసర్పంచ్ పైడి నర్సింహప్పారావు



ఆమదాలవలస రూరల్: తొగరాం పీహెచ్‌సీలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ



సారవకోట: సారవకోట పీహెచ్‌సీలో పోలియో చుక్కలు వేస్తున్న సిబ్బంది



బూర్జ: లక్కుపురంలోచుక్కలు వేస్తున్న ఎంపీపీ కర్నేన దీప



బూర్జ: మదనాపురంలో చుక్కలు వేస్తున్నఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు



నరసన్నపేట: ఉర్లాం పీహెచ్‌సీ వద్ద చుక్కల మందు వేస్తున్న వైద్యాధికారి సుజాత



హిరమండలం: పోలియో చుక్కలు వేస్తున్న హిరమండలం పీహెచ్‌సీ వైద్యాధికారి సాయిగీత



ఆమదాలవలస: మెట్టక్కివలసలో పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్



కొత్తూరు: వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ పి.ప్రకాశ్‌రావు



కొత్తూరు: కురిగాం పీహెచ్‌సీలో చుక్కల మందు వేస్తున్న వైద్యాధికారి ప్రసన్నకుమార్



ఎల్.ఎన్.పేట: చిన్నకొల్లివలసలో చుక్కల మందు వేస్తున్న ఎంపీపీ జ్యోతిలక్ష్మి

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: ప్రజల శ్రేయస్సు కోరే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు కృష్ణాపురానికి చెందిన 15 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీ కండువాలు వేసి స్పీకర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ సీఎం జగన్ నాయకత్వాన్ని బలపరిచేందుకు, ప్రజాసంక్షేమాన్ని ఆకాంక్షించే ప్రతిఒక్కరూ వైఎస్సార్‌సీపీలో చేరాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. నియోజకవర్గంలో గత పాలకులు కబ్జాలు చేసి అరాచక పాలన చేశారని గుర్తుచేశారు. సరుబుజ్జిలి మండలం వెన్నెలవలసలో కూనవారి పూలతోట పేరుతో సుమారు 99 ఎకరాలను కబ్జా చేసేందుకు టీడీపీ నాయకులు ప్రయత్నించారన్నారు. దాన్ని అడ్డుకున్నామని స్పీకర్ గుర్తుచేశారు. ఆమదాలవలస పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో టీడీపీ కార్యాలయం ఏర్పాటు చేస్తూ.. ఆ భూమిని కబ్జా చేయాలని ప్రయత్నించారన్నారు. దాన్ని కూడా అడ్డుకున్నామన్నారు. అలాంటి కబ్జాదారులకు మళ్లీ అవకాశం ఇస్తే నియోజకవర్గం పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, పార్టీ నాయకులు కూన రామకృష్ణ, కూన వరలక్ష్మి, పొన్నాడ చిన్నారావు, జె.కె.వెంకుబాబు, సాధు కామేశ్వరరావు, సాధు చిరంజీవి, పాదిలావు తిరుపతిరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పాడుగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం



సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: నవరత్నాల పేరుతో అనేక సంక్షేమ పథకాలను అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. మండలంలోని గొట్టిపల్లి గ్రామంలో ఆదివారం ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. మహిళల పేరుతో సంక్షేమ పథకాలు అందివ్వటంతోపాటు పరిపాలన పరంగా ఉన్నత స్థానం కల్పించారన్నారు. రైతుల కోసం ఆర్‌బీకేలను ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు ఇంటి వద్దకే అందిస్తున్నారన్నారు. ప్రజా బలం ఉన్న సీఎం జగన్‌ను వచ్చే ఎన్నికల్లో ఎదుర్కొలేని చంద్రబాబు, టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. టీడీపీ నాయకులకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రెడ్డి శ్రావణ్‌కుమార్, రెడ్డి ఓం శ్రీకృష్ణ, ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, మాజీ ఎంపీపీ శిమ్మ శ్రీదేవి, పార్టీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, లక్ష్మీనర్సుపేట, హిరమండలం పీఏసీఎస్ అధ్యక్షులు కొల్ల కృష్ణ, ఎ.వి.సురేష్, పార్టీ నాయకులు రెడ్డి రామారావు, శిమ్మ సాంబశివరావు, లోచర్ల మల్లేష్, ఈగల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతగా దుర్గా లెవెన్



ట్రోఫీ అందజేస్తున్న ఎంపీపీ ఆరంగి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామరావు

నరసన్నపేట: స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం దుర్గా మెమోరియల్ పేరున ఒక్కరోజు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. విజేతగా నరసన్నపేటకు చెందిన దుర్గా లెవెన్ విజయం సాధించింది. 8 జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్‌ను పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య ప్రారంభించారు. సాయంత్రం ఫైనల్ మ్యాచ్ సత్యవరం లెవెన్-దుర్గా లెవెన్ మధ్య జరిగింది. విజేతగా నిలిచిన దుర్గా లెవెన్ జట్టుకు ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు తదితరులు ట్రోఫీతోపాటు నగదు బహుమతిని అందించారు.

నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు గుప్త, సాయి ప్రసాద్, ఎంపీటీసీ డేవిడ్, తంగుడు శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల సందర్శన



మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటేష్

ఆమదాలవలస: చిన్నారికి చేదోడు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బాలికల, బాలుర వసతి గృహాలను ఆమదాలవలస ఎస్ఐ వెంకటేష్ ఆదివారం సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించుకొని సమస్యలు ఎదుర్కొనే ధైర్యాన్ని తెచ్చుకోవాలన్నారు. ఆపదలో ఉన్న సమయాల్లో పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎదుటివారిపట్ల సోదరి భావం ఏర్పరుచుకోవాలని సూచించారు. సంప్రదాయ దుస్తులు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కె.వి. రాజారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం

- జగనన్న ఇళ్లను ప్రారంభించిన స్పీకర్ తమ్మినేని సీతారాం



పొందూరులో గల జగనన్న కాలనీలో ఓ గృహాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: పేదవారి సొంతింటి కలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో జగనన్న కాలనీ ఇళ్లను ఆదివారం ప్రారంభించారు. అక్కాచెల్లెళ్ల పేరుతో విలువైన స్థలాలను ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేసి ఇచ్చిన ఏకైక వ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు. ధర్మపురం, తోలాపి, పొందూరు, నందివాడ గ్రామాల్లో జగనన్న కాలనీలను ప్రారంభించారు. ధర్మపురంలో 70 ఇళ్లు, తోలాపిలో 44 ఇళ్లు, పొందూరులో 290 ఇళ్లు, నందివాడలో 60 ఇళ్లు పేదలు నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయా కాలనీల్లో విద్యుత్, వాటర్, రోడ్డు సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కే మద్దతుగా నిలుస్తామని లబ్ధిదారులు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, పార్టీ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బండారు ప్రతాప్‌కుమార్, నాయకులు కిల్లి నాగేశ్వరరావు, అనకాపల్లి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి అవార్డు ప్రదానం



అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

పొందూరు: మండలంలోని తాడివలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పూజారి హరిప్రసన్న.. రోట రీక్లబ్ ఒకేషనల్ అవార్డు అందుకున్నారు. శ్రీకాకుళంలోని బృందావన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఉపాధ్యాయ వృత్తిని నిబద్ధతతో నిర్వర్తిస్తూ వివిధ సామాజిక కార్యక్రమాలు చేపట్టడంతో ఈ అవార్డుకు ఎంపిక చేశారు. రోటరీ క్లబ్ సభ్యులు సప్పటి వసంతరావు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

రూ.15 వేల ఆర్థికసాయం



మన్మథరావుకు చెక్ అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

కొత్తూరు: మండలానికి చెందిన భగత్ సింగ్ ట్రస్టు సభ్యులు తమ ఔదార్యం చాటుకున్నారు. మండలంలోని మదనాపురం గ్రామానికి చెందిన భానుప్రియ అనే బాలిక.. తల్లిదండ్రులతోపాటు ఇతర కుటుంబ సభ్యులను కోల్పోయి అనాథిగా మిగిలింది. భానుప్రియ పరిస్థితిని తెలుసుకున్న ట్రస్టు సభ్యులు 50 కిలోల బియ్యంతోపాటు రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులు ఆదివారం అందజేశారు. రాయల గ్రామానికి చెందిన దాసరంకి మన్మథరావు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంచానికి పరిమితమయ్యారు. మన్మథరావు కుటుంబానికి రూ.15 వేల చెక్‌ను ట్రస్టు సభ్యులు అందజేశారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

సారవకోట: పెద్దలంబ గ్రామంలోని తెంబూరు, హిరమండలం రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండాల బాలకృష్ణ కోరారు. స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు చేయడం వల్ల వాహనాల వేగం తగ్గుతుందన్నారు. ఆర్‌అండ్‌బీ, పోలీసు శాఖాధికారులు దీనిపై చొరవ తీసుకోవాలని కోరారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

ఆమదాలవలస రూరల్: మండలంలో కొర్లకోట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు పొన్నాడ అప్పలనరసమ్మ, చిన్నవాడు సేవా సంస్థల ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని ఆదివారం పంపిణీ చేశారు.

పదో తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సేవా సంస్థల అధ్యక్షుడు వరహానర్సింహులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.